# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 246 | వరంగల్ | ఆదివారం, 28 జూన్ 2026 | పేజీలు : 02




అరులైన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలి | 2




## 1.8 కిలోల గంజాయి స్వాధీనం, ముగ్గురు అరెస్ట్




**పాలకుర్తి టౌన్, పాలకుర్తి వాణి :** జనగామ జిల్లా పాలకుర్తి ఎస్ఐ దూలం పవన్ కుమార్, పోలీసు సిబ్బందితో శనివారం ఆర్టీసీ బస్ స్టాండ్‌లో వాహనాలు, అనుమానాస్పద వ్యక్తులను తనిఖీ చేశారు. ఈ క్రమంలో ముగ్గురు అనుమానితులను ఆయన అదుపులోకి తీసుకొన్నారు. బ్యాగులో ఉన్న 1.8 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. గంజాయి విలువ రూ.90,000/ వరకు ఉంటుందన్నారు. బైకులతో పాటు మూడు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నామన్నారు. బరంపూర్, ఒడిషా కు చెందిన వ్యక్తులుగా గుర్తించామని సిఐ జానకిరామ్ రెడ్డి తెలిపారు.

### ప్రజాస్వామ్యానికి

# ఓటు హక్కు పునాది

## టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీరెడ్డి

**పాలకుర్తి వాణి, దేవరుప్పుల :** జనగామ జిల్లా దేవరుప్పుల మండలకేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులతో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ హనుమండ్ల ఝాన్సీరెడ్డి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (SIR) కార్యక్రమాన్ని ప్రజా భాగస్వామ్యంతో విజయవంతం చేయాలని ఝాన్సీరెడ్డి కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు సూచించారు.ఈ సందర్భంగా ఝాన్సీరెడ్డి మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గంలోని ప్రతి బూత్ పరిధిలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, బూత్ కన్వీనర్లు, కోకన్వీనర్లు బాధ్యతాయుతంగా పనిచేయాలని అన్నారు.సంబంధిత BLOలతో సమన్వయం చేసుకుంటూ ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను సరిచూడడం, అవసరమైన సవరణలు చేయించడం, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి పునాది అని,అర్హులైన ఓటర్ల హక్కును పరిరక్షించడం కాంగ్రెస్ పార్టీ శ్రేణుల బాధ్యత అని,ఈ కార్యక్రమాన్ని ఉద్యమ స్ఫూర్తితో చేపట్టి విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరామ్,జిల్లా,మండల, గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు,ఆయా గ్రామాల సర్పంచ్ లు,గ్రామ శాఖ అధ్యక్షులు,యువజన నాయకులు,మహిళా నాయకురాళ్లు,వార్డు సభ్యులు,అభిమానులు పాల్గొన్నారు.

### కొడకండ్లలో..

కొడకండ్ల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకులతో సమావేశమైన టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (SIR) కార్యక్రమాన్ని అత్యంత బాధ్యతాయుతంగా చేపట్టాలని టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కొడకండ్ల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సర్పంచులు, పార్టీ ముఖ్యనాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ, మండలంలోని నాయకులు, కార్యకర్తలు, బూత్ కన్వీనర్లు, కోకన్వీనర్లు సంబంధిత BLOలతో సమన్వయం చేసుకుంటూ ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాల నమోదు, సవరణ, ధృవీకరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు.









పాలకుర్తి వాణి | 2 | epaper.palakurthivani.com
మన పల్లె.. మన ముచ్చట్లు | ఆదివారం, 28 జూన్ 2026s

# జర్నలిస్టు లక్ష్మణ్ గుండెపోటుతో మృతి

- **అక్షర, సమాజసేవకునికి జర్నలిస్టు లోకం నివాళి**
- **నేడు పాలకుర్తిలో అంత్యక్రియలు**

**పాలకుర్తి, పాలకుర్తి వాణి :** వివిధ పత్రికలు, టీవీ చానల్లో సుమారు రెండు దశాబ్దాలుగా పనిచేసిన సహచర జర్నలిస్టు రాపోలు లక్ష్మణ్ (45) అకాలమరణం చెందారు. తన కుమారుని చదువు కోసం కోల్ కతా నుంచి తిరిగి వస్తున్న క్రమంలో విశాఖపట్నం రైల్వేస్టేషన్లో గుండెపోటుకు గురయ్యారు. కుమారుని సహాయంతో కొందరు రైల్వే పోలీసులకు సమాచారం అందించి చికిత్స అందించారు. అయినా ఫలితం లేకపోయింది. గుండెపోటు తీవ్రతరం కావడంతో తుది శ్వాస విడిచారు. లక్ష్మణ్ మృతితో జనగామ జిల్లా జర్నలిస్టులు దిగ్భ్రాంతికి గురయ్యారు. పలు జర్నలిస్ట్ యూనియన్ సంఘాల నేతలు సంతాపం తెలియజేశారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి తో పాటు మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ హనుమండ్ల ఝాన్సీ రెడ్డి సంతాపం తెలియజేశారు. పవిత్ర ఆత్మకు సద్గతి కలగాలని, పరమశివుని శ్రీచరణాల్లో శాశ్వత శాంతిని పొందాలని ప్రార్థిస్తున్నామన్నారు. నేడు పాలకుర్తిలో ఆయన అంత్యక్రియలు జరగనున్నాయి.

### ఆదుకోవాలని సమాజసేవకుల వేడుకోలు

పాలకుర్తి వాసులకు, నియోజకవర్గ ప్రజలకు జర్నలిస్ట్ రాపోలు లక్ష్మణ్ పరిచయం అక్కర్లేని వ్యక్తి. సుమారు రెండు దశాబ్దాల పాటు ఆయన జర్నలిస్టుగా సేవలందించారు. అక్షర యోధుడి అంతిమ కాలం సమాప్తం కావడంతో పాలకుర్తి వాసులు ఒక్కసారిగా దిగ్భ్రాంతికి గురయ్యారు. ఎవరి నోట విన్న అయ్యో అనే పదం నాలుకపై ఆడింది. జర్నలిస్టుగా సేవలందించిన లక్ష్మణ్ కుటుంబానికి ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని సమాజ సేవకులు అభిప్రాయపడుతున్నారు.






# జూలై 12న బమ్మెరలో పోతన జయంతి ఉత్సవాల

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** నెల్లుట్ల ఫౌండేషన్ కళాపీఠం, జనగామ కవులు కళాకారుల ఐక్యవేదిక సంయుక్త ఆధ్వర్యంలో సహజకవి పోతన జయంతి ఉత్సవాలు 2026 పోస్టర్‌ను శనివారం ఆవిష్కరించారు. జనగాం జిల్లా పాలకుర్తి మండలం బమ్మెర గ్రామంలోని "పోతన స్మృతి వనం"లో ఈ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కవులు కళాకారుల ఐక్య వేదిక గౌరవ అధ్యక్షుడు కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి, ఉత్సవ కమిటీ కన్వీనర్ నెల్లుట్ల రవీందర్ రావు, ప్రోగ్రాం డైరెక్టర్ జి. కృష్ణ మాట్లాడుతూ జూలై 12 (ఆదివారం) బమ్మెరలో పోతన జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో భాగంగా సాయంత్రం 4 గంటలకు పోతన సాహిత్యం, ఆయన రచించిన శ్రీమదాంధ్ర భాగవతం తదితర గ్రంథాలపై "కవితా గోష్ఠి", "భక్త పోతన" పద్యనాటక ప్రదర్శన, ఈ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు, తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కవులు రాపాక సత్యనారాయణ,మాన్యపు భుజేందర్, బత్తిని సురేష్,బత్తిని మధు, జోగు గోపి, శ్రీరాముల గణేష్,కుమార్, ఉపేందర్, కొంరయ్య,పరశు రాములు, పెట్లోజు సోమేశ్వరాచారి, అయిలా సోమనర్సింహాచారి, రంగరాజు ప్రస. ఉన్నారు.




# అరులైన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలి

**పాలకుర్తి వాణి, కొడకండ్ల :** జనగాం జిల్లా కొడకండ్ల మండలం. గిర్నితండ గ్రామ పంచాయతీలో కేంద్ర ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న SIR ప్రత్యేక ఓటరు జాబితలోని ఓటు సవరణ కొత్త ఓటు నమోదుకై SIR బ్లాక్ కు ఫారంలను GPO బొడ్డు బాలమల్లు కి. ఎన్నికల సంఘం నియమించిన 78 వ బూత్ BLO తంగేళ్లపల్లి రాజేశ్వరి కి టీఎస్ జీసీసీ మాజీ చైర్మన్ అభిమాన్ గాంధీ నాయక్ ధరవత్ అందజేశారు. ఆరులైన ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కొడకండ్ల మాజీ ఎంపీపీ ధరవత్.జ్యోతి రవీంద్ర గాంధీ నాయక్, గిర్నితండ GP Ex సర్పంచ్. BLA డి.రాజ్ కుమార్ నాయక్ ,మాజీ brs గ్రామ పార్టీ అధ్యక్షుడు డి.వెంకన్న నాయక్ ,brs గ్రామ సభ్యత్వ సభ్యులు డి.రాజన్న నాయక్ ,డి.సుధాకర్ నాయక్. శ్రీరామ్ గాంధీ నాయక్. గణేష్ నాయక్. హతీరామ్ చౌదరి.డి నిమా నాయక్. రవీంద్ర గాంధీ నాయక్. చిలుకమ్మా. డి ఆగి. బానోత్ లాలమ్మా. B రాజమ్మా. బాలమ్మ. శాంతి అభిమాన్ గాంధీ నాయక్. G సుజాత. డి రజిత. తదితరులు పాల్గొన్నారు.



Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341